

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును గురువారం తెలంగాణ భవన్‌లో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో తాజా రాజకీయాలపై చర్చించినట్లు జైపాల్‌యాదవ్ తెలిపారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మాయ మాటలు, బూటకపు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు, ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని హరీశ్‌రావు సూచించినట్లు ఆయన పేర్కొన్నారు. - కడ్తాల్, ఫిబ్రవరి 20

ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు స్థలాల పరిశీలన

మండలంలో స్టేట్ ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్టు కమిషనర్ శశాంక పర్యటన



పసుమాములలోని స్థలాన్ని పరిశీలిస్తున్న శశాంక తదితరులు

పెద్దఅంబర్‌పేట/అబ్దుల్లాపూర్‌మెట్, ఫిబ్రవరి 20: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పసుమాముల, మజీద్‌పూర్ గ్రామాల్లోని ప్రభుత్వ భూమిని స్టేట్ ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్టు కమిషనర్, ఐఏఎస్ శశాంక గురువారం పరిశీలించారు. ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి, తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డితో కలిసి మండలంలో పర్యటించారు. పసుమాముల గ్రామ సర్వే నం.422, మజీద్‌పూర్‌లోని సర్వే నం.224లో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఆయా చోట్ల ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ ప్రతిపాదనల నేపథ్యంలో భూములను పరిశీలించి, పలు సూచనలు చేశారు. స్థలాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఆర్ఐ ఇంద్రాణి, సర్వేయర్ జ్యోతి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు. మరోవైపు, బుధవారం పసుమాములలో ఉన్న సర్వే నం.422లోని స్థలం హద్దుల్లో రెవెన్యూ సిబ్బంది జెండాలు పాతినట్టు తెలుస్తున్నది. ఈ స్థలంలో పొజిషన్‌లో ఉన్న రైతులు జెండాలను పీకేసినట్టు సమాచారం.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

ప్రీ ఫైనల్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులను పరిశీలిస్తున్న జిల్లా విద్యాధికారి రేణుకాదేవి

పరిగి, ఫిబ్రవరి 20 : విద్యార్థులు ప్రణాళికాబద్ధమైన కార్యాచరణతో చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారి రేణుకాదేవి సూచించారు. గురువారం పరిగిలోని జడ్పీహెచ్‌ఎస్ నం.1 పాఠశాలను సందర్శించిన ఆమె ప్రీ ఫైనల్ పరీక్షలు రాస్తున్న పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. చదువులో నిర్లక్ష్యం చేయరాదని, చక్కగా చదువుకొని ఉత్తీర్ణుల వ్వాలని చెప్పారు. వెనుకంజలో ఉన్న విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకొని చదివించాలన్నారు.ఈసారి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి గోపాల్ పాల్గొన్నారు.

లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలి

నాగ్వారంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచనలిస్తున్న అధికారులు

హౌసింగ్ డీఈఈ సాజిద్

బంట్వారం, ఫిబ్రవరి 20 : ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులందరూ ఇంటి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని హౌసింగ్ డీఈఈ సాజిద్ సూచించారు. గురువారం మండల పరిధిలోని నాగ్వారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతి లబ్ధిదారుడు తమ ఇంటి పనులు ప్రారంభించే ముందు తప్పకుండా అధికారులకు తెలియజేయాలన్నారు. అధికారులు నమూనా మార్కింగ్ ఇస్తూ, ఇంటి నిర్మాణ స్థలం ఫొటోను తప్పనిసరిగా తీయాల్సి ఉంటుందన్నారు. లబ్ధిదారుడే ముందుగా బేస్‌మెంట్ వరకు నిర్మాణం చేసుకోవాలని, దాన్ని ఫొటో క్యాప్చర్ చేశాక మొదటి విడత ఇంటి బిల్లు రూ.లక్ష అకౌంట్‌లో జమ చేస్తారన్నారు. అనంతరం రూఫ్ లెవల్‌లో రూ.2 లక్షలు, రూఫ్ వేశాక, ఇంటి నిర్మాణం పూర్తైనాక మొత్తం బిల్లు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి లబ్ధిదారుడు తప్పకుండా తమ బ్యాంక్ అకౌంట్ పుస్తకం, ఇతర రికార్డులను అధికారులకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, హౌసింగ్ ఏఈ సిరాజుద్దీన్, పంచాయతీ కార్యదర్శి శేఖర్ ఉన్నారు.

ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (ఈవినింగ్), ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్-ఈవినింగ్) కోర్సుల మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈ నెల 27వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. రూ.300 అపరాధ రుసుముతో వచ్చే నెల 3వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవాలని సూచించారు.

ఎంసీఏ పరీక్ష ఫీజు స్వీకరణ గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలోని ఎంసీఏ పరీక్ష ఫీజు స్వీకరణ గడువును పొడిగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీఏ మొదటి, మూడో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్ష ఫీజును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 21వ తేదీ వరకు సంబంధిత కళాశాలలో చెల్లించవచ్చని చెప్పారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్లో చూసుకోవచ్చని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ ఆడియాలజీ, ఎమ్మెస్సీ స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజీ కోర్సుల మొదటి మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 11వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

జాతర స్థలంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ తదితరులు

జాతర ఏర్పాట్ల పరిశీలన

- నేడు పోలెపల్లి ఎల్లమ్మను దర్శించుకోనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- సీఎం రాకతో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపడుతున్న అధికారులు

కొడంగల్, ఫిబ్రవరి 20 : నియోజకవర్గ దుద్యాల మండలం పోలెపల్లి గ్రామంలోని పోలెపల్లి ఎల్లమ్మ జాతర ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. కాగా శుక్రవారం పోలెపల్లి ఎల్లమ్మతల్లిని దర్శించుకునేందుకు సీఎం రేవంత్‌రెడ్డి విచ్చేస్తుండటంతో అధికారులు విస్తృత ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

ఇందులో భాగంగా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి జాతర ప్రాంతాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. హెలీ ప్యాడ్, తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, కంట్రోల్ రూం, ఆయా ప్రాంతాల్లో పార్కింగ్, వైద్య సౌకర్యాల వంటి ఏర్పాట్లపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతరకు విచ్చేస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేలా ఏర్పాట్లు చేపట్టామని పేర్కొన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిరంతర పర్యవేక్షణ కొనసాగనున్నట్లు తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి జాతరకు వస్తున్న నేపథ్యంలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశామని, వారం రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో లక్షకు పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకునే ఆస్కారం ఉందని పేర్కొన్నారు. నిరంతర విద్యుత్ సరఫరాకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌లు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని., అత్యసర మందులు అందుబాటులో ఉన్నాయని, వైద్యులతో పాటు సిబ్బంది 24 గంటల పాటు నిరంతర వైద్య సేవలను అందించనున్నట్లు వివరించారు. ముందు జాగ్రత్తగా ఫైర్ ఇంజన్ వంటి ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ జయరాములు, ఈవో రాజేందర్‌రెడ్డి, డీపీవో జయసుధ, ఎలక్ట్రిసిటీ ఎస్ఈ లీలావతి, ఆర్ అండ్‌బీ, సంబంధిత అధికారులున్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

- రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖల మంత్రి కొండా సురేఖ
- కన్హాలో ప్రారంభమైన జాతీయ జీవ వైవిధ్య యువజన సదస్సు

నందిగామ, ఫిబ్రవరి 20 : ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖల మంత్రి కొండా సురేఖ అన్నారు. నందిగామ మండలం కన్హాశాంతి వనంలో గురువారం నిర్వహించిన జాతీయ జీవ వైవిధ్య యువజన సదస్సుకు ముఖ్య అతిథిగా ఆమె హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. విద్యార్థులకు చిన్న వయస్సు నుంచే పర్యావరణంపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జాతీయ జీవ వైవిధ్య చైర్ పర్సన్ అచలేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర జీవ వైవిధ్య బోర్డు కార్యదర్శి కలిచరణ్, దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 70 మంది విద్యార్థులున్నారు.

వివిధ డిగ్రీ కోర్సుల పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాలు

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీఎస్సీ, బీఎస్సీ ఆనర్స్, బీబీఏ కోర్సుల మొదటి, మూడు, అయిదో సెమిస్టర్ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

దూరవిద్య డిగ్రీ కోర్సుల ఫలితాల రీవాల్యుయేషన్

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీ దూరవిద్య కేంద్రమైన ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్సీడీఈ) ద్వారా అందించే అన్ని డిగ్రీ కోర్సుల పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్ దరఖాస్తుల స్వీకరణ గడువును పొడగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీబీఏ కోర్సుల సప్లమెంటరీ పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్‌కు ఒక్కో పేపరుకు రూ.500 చొప్పున చెల్లించి ఈ నెల 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 23వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రం నకలు పొందేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 23వ తేదీలోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్లో చూసుకోవచ్చని సూచించారు.

పూతను కాపాడుకుంటేనే కాత

- మామిడిలో సరైన సస్యరక్షణలు పాటిస్తే అధిక దిగుబడులు
- శాస్త్రవేత్తలు, అధికారుల సలహాలు, సూచనలు తప్పనిసరి
- రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా 23వేల ఎకరాల్లో మామిడి సాగు
- విస్తారంగా మామిడి పూత.. హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా మామిడి పూత అత్యధికంగా రావడంతో మామిడి సాగు చేసిన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 23వేల ఎకరాల్లో మామిడిసాగు ఉండగా.. అన్ని ప్రాంతాల్లో మామిడి పూత విస్తారంగా వచ్చింది. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, షాద్‌నగర్, ఆమనగల్లు, చేవెళ్ల తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మామిడితోటలున్నాయి. మామిడి పూత రాలడాన్ని అరికడితే దిగుబడులు గణనీయంగా వచ్చే అవకాశాలున్నాయని.. మామిడి రైతులు పూతను కాపాడుకోవడానికి యాజమాన్య పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. తీసుకోవల్సిన జాగ్రత్తలపై శాస్త్రవేత్తలు, ఉద్యానవనశాఖ అధికారులు సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందిస్తున్నారు. దీంతో ఆశించిన దిగుబడి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు.

- ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 20

సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు

* తక్కువ వర్షపాతం గల ప్రదేశాల్లో ఎరువులు, పోషక పదార్థాలను వర్షాకాలం ఆరంభంలోను, ఎక్కువగా వర్షపాతం ఉన్న ప్రదేశాల్లో, వర్షాకాలం చివర్లో వేసుకోవడం ద్వారా ఎరువుల వృధాను అరికట్టవచ్చు.
* ఎదిగిన చెట్లలో చెట్టు కాండానికి ఎరువులను 1.5మీ దూరంలో 15 సెం.మీ లోతులో పాదులో వేసుకుని పూడ్చాలి.
* ఒక్కో మొక్కకు మొదటి సంవత్సరం 100గ్రా. నత్రజని, 100గ్రా. భాస్వరం, పొటాష్‌నిచ్చే ఎరువులను వేయాలి. అనంతరం ప్రతి సంవత్సరం 100 గ్రాముల నత్రజని, భాస్వరం, పొటాష్., పదో సంవత్సరం ఆ తర్వాత ఒక్కో కిలో నత్రజని, భాస్వరం, పొటాష్‌నిచ్చే ఎరువులను వేయాలి.
* ఫిబ్రవరి చివరి వారంలో లేదా మార్చి మొదటి వారంలో పిందె ఏర్పడిన తరువాత సిఫారసు చేసిన ఎరువుల్లో నాలుగో భాగం మొక్కకు అదనంగా ఇవ్వడం ద్వారా ఎక్కువ దిగుబడి పొందడమే కాకుండా తర్వాత సంవత్సరపు కాపునకు దోహదపడుతుంది. మామిడి మొక్కల పెరుగుదలకు, నాణ్యమైన దిగుబడులకు ప్రధాన పోషకాలతో పాటు సూక్ష్మ పోషకాల అవసరం చాలా ముఖ్యం. సూక్ష్మ పోషక లోపాలను నేలలో గుర్తించి, వాటికి సంబంధించిన ఎరువులు వేసుకుని లేదా సిఫారసు ప్రకారం ముందు ద్రావణాన్ని చెట్లపై పిచికారీ చేసుకుని నివారించుకోవాలి.

మామిడిలో కలిగే సూక్ష్మ ధాతు లోపాలు

జింకు లోపం సాధారణంగా చౌడు నేలల్లో ఎక్కువగా కనిపిస్తుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. జింకు లోపమున్న నేలల్లో మొక్కల పెరుగుదల క్షీణించిపోయి చనిపోతాయి. పెరుగుదల దశలో జింకు లోపమున్నచో ఆకులు చిన్నవిగా మారి సన్నబడి పైకి లేదా కిందికి ముడుచుకునిపోతాయి. ఆకులు గులాబీ రేకుల వలే గుబురుగా తయారవుతాయి. మొక్కల పెరుగుదల క్షీణించి, కాయలు, పెరుగుదల నాణ్యత, దిగుబడి తగ్గిపోతుంది. బోరాన్ లోపం గల చెట్ల ఆకులు కురచబడి ఆకు కొనలు నొక్కుకుపోయి పెళుసుగా తయారవుతాయి. ఇనుప ధాతు లోపం గల చెట్ల ఆకులు పచ్చదనం కోల్పోయి తెల్లగా పాలిపోతాయి. ఆకుల సైజు తగ్గిపోయి తీవ్రమైన లోపమున్న మొక్కల ఆకులపై నుంచి కిందికి ఎండిపోతాయి. ఇనుప ధాతు లోపం సున్నం ఉన్న నేలల్లో కనబడుతుంది.

నివారణ చర్యలు

సూక్ష్మ లోపాలు అధికంగా ఉన్న తోటల్లో చెట్టుకు 50 నుంచి 75 గ్రాముల బోరాన్, 125 నుంచి 150 గ్రాముల జింక్ సల్ఫేట్, 125 నుంచి 150 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ జులై, ఆగస్టు నెలల్లో పాదులో వేయాలి. జింక్, బోరాన్ లోప తక్షణ నివారణకు 1 గ్రాము చీలెటెడ్ జింకు, 1.25 గ్రాముల బోరాన్‌ను వంద లీటర్ల నీటిలో కలిపి కొత్త చిగురు వచ్చేటప్పుడు, పూమొగ్గల పెరుగుదల దశలో ఉన్నప్పుడు చెట్లు బాగా తడిసేటట్లు విరివిగా పిచికారీ చేయాలి. ఇనుప ధాతు లోప నివారణకు 2.5 గ్రాముల అన్నభేది, 1 గ్రాము నిమ్మ ఉప్పు లేదా ఒక బద్ద నిమ్మకాయ రసం లీటర్ నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి.

సరైన పోషకాలు సమపాళ్లలో అందించాలి

మామిడి సాగుకు అన్ని నేలలు అనుకూలం, కాని, చౌడు మరియు నీరు నిలువ ఉండే బరువైన నల్లరేగడి నేలల్లో నాటకూడదు. లోతైన నేలల్లో వేర్లు బాగా వ్యాపించి, చెట్లు అభివృద్ధి చెంది చాలాకాలం ఫలాలనిస్తాయి. ఉదజని సూచిక 7.5-8.0 ఉన్న నేలలు మరింత అనుకూలం. మామిడి తోటల్లో చెట్లు బాగా పెరిగి, మంచి దిగుబడులు పొందాలంటే సరైన పోషకాలు సమపాళ్లలో అందించడం ఎంతో అవసరం. భూసార పరీక్షల ఆధారంగా పోషకాల లభ్యతను పరిగణనలోకి తీసుకుని, సిఫారసు చేసిన ఎరువులను వాడుకోవాలి.

ఆస్తుల స్వాధీనంపై స్పష్టత లేకుండానే ఆమోదం!

- కేబీఆర్ పార్కు చుట్టూ ప్రాపర్టీల వివరాలు లేకుండా ఆర్‌డీపీ ప్లాన్‌కు ఒకే చెప్పిన కమిటీ
- హెచ్-సిటీ ప్రాజెక్టు కింద 473 చోట్ల భూ సేకరణకు ఆమోదం
- వస్తున్న ఆదాయం, ఆస్తుల వివరాలను వెంటనే సమర్పించాలని ఆదేశం
- 15 అంశాలు, ఆరు టేబుల్ అంశాలకు స్టాండింగ్ కమిటీ ఆమోదం

సిటీబ్యూరో, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ) : మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం 8వ స్టాండింగ్ కమిటీ సమావేశం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో జరిగింది. ముఖ్యంగా జీహెచ్ఎంసీలో వివిధ రహదారుల విస్తరణ, మల్టీలెవల్ ఫ్లైఓవర్ నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వ అనుమతికి కార్పొరేషన్ ద్వారా సిఫారసు చేస్తూ కమిటీ ఆమోదం తెలిపింది. కమిటీ సమావేశంలో 15 అంశాలు, ఆరు టేబుల్ అంశాలకు సభ్యులు ఆమోదించినట్లు మేయర్ తెలిపారు. ఇందులో ప్రధానంగా హెచ్-సిటీ ప్రాజెక్టులో భాగంగా చేపడుతున్న ఫ్లైఓవర్లు, రహదారుల విస్తరణకుగానూ 473 చోట్ల ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం తెలిపింది. కాగా కేబీఆర్ పార్కు చుట్టూ భూ సేకరణపై ఆర్‌డీపీ ప్లాన్‌ను ఆమోదం తెలిపిన కమిటీ.. ఎవరెవరి ఆస్తులు స్వాధీనం చేసుకోవాల్సి వస్తుంది? ఎన్ని ప్రాపర్టీల సేకరణ చేస్తున్నారు? అనే అంశాలపై స్పష్టత లేకుండానే కమిటీ ఆమోదిస్తున్నట్లు మేయర్ ప్రకటించడం గమనార్హం. ఈ సందర్భంగా స్పోర్ట్స్, ఎస్టేట్ విభాగం అధికారుల లోపాలను ఎత్తిచూపుతూ పనితీరులో మార్పు రావాలని మేయర్ అడిషనల్ కమిషనర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిర్ణయాలు ఇవే ..

- హెచ్-సిటీ కింద కేబీఆర్ పార్కు క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ వద్ద 30 మీటర్లు, 36, 66 మీటర్ల వెడల్పుతో రోడ్డు విస్తరణ, మల్టీ లెవల్ ఫ్లైఓవర్ నిర్మాణాల కోసం 18 ఆస్తుల సేకరణకు ప్రభుత్వ అనుమతి కోసం కార్పొరేషన్ ద్వారా సిఫారసు చేస్తూ కమిటీ ఆమోదం తెలిపింది.
- హెచ్-సిటీ కేబీఆర్ పార్కు జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ జంక్షన్ వద్ద రోడ్డు విస్తరణ 36 మీటర్లు, 40.5, 45 మీటర్ల వెడల్పుతో మల్టీ లెవల్ ఫ్లైఓవర్ నిర్మాణానికి 47 ఆస్తుల సేకరణకు ప్రభుత్వ అనుమతి కోసం కార్పొరేషన్ ద్వారా సిఫారసు చేస్తూ కమిటీ ఆమోదించింది.
- హెచ్-సిటీ కింద కేబీఆర్ పార్కు ముగ్ధ జంక్షన్ వద్ద 30 మీటర్లు, 36 మీటర్ల వెడల్పుతో రోడ్డు విస్తరణ, మల్టీ లెవల్ ఫ్లైఓవర్ నిర్మాణాల కోసం 40 ఆస్తుల సేకరణకు ప్రభుత్వ అనుమతి కోసం కార్పొరేషన్ ద్వారా సిఫారసు చేస్తూ కమిటీ ఆమోదం.
- అక్టోబర్ 2024 నుంచి డిసెంబర్ 2024 వరకు జీహెచ్ఎంసీకి సంబంధించిన ఆదాయ, వ్యయాలను సమాచారం నిమిత్తం కమిటీకి సమర్పించారు.
- శేరిలింగంపల్లి జోన్ యూసుఫ్‌గూడ సర్కిల్ బోరబండలోని స్లమ్ ఏరియా నిరుద్యోగ యువత, నిరుపేద మహిళలకు సీఎస్ఆర్ కింద లైట్ హౌస్ కమ్యూనిటీ ఫౌండేషన్ వారి సొంత నిధులతో సెంటర్ ఫర్ స్కిల్లింగ్ అండ్ లవ్లీ హుడ్ ప్రోగ్రాం ద్వారా శిక్షణలు నిర్వహించేందుకు ఒక సంవత్సర కాలం పాటు బోరబండ జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్‌ను స్వాధీనం చేసేందుకు అనుమతిస్తూ సంబంధిత ఏజెన్సీతో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఎంఓయూ చేయుటకు కమిటీ సభ్యులు ఆమోదం తెలిపారు.
- బండ్లగూడ మండలం కందికల్ గ్రామంలో మిధాని బస్ స్టేషన్, బస్ డిపో నిర్మాణం కోసం టీజీఎస్ ఆర్టీసీ కి కేటాయించిన 5.37 ఎకరాల ప్రభుత్వ భూమికి ఎన్ఓసీ జారీ చేయుటకు జీహెచ్ఎంసీకి సిఫారసు చేస్తూ కమిటీ ఆమోదం.
- బుద్ధ భవన్‌లో నాలుగో అంతస్తు 'ఏ' బ్లాక్‌లో తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ లీజు వ్యవధి తదుపరి రెండు సంవత్సరాలు పొడిగింపునకు (19-07-2023 నుంచి 18-07-2025 వరకు) అలాగే అద్దె పెంపునకు కమిటీ ఆమోదం.
- ఆల్విన్ ఎక్స్ రోడ్ మియాపూర్ నుంచి హఫీజ్‌పేట్ ఫ్లైఓవర్ వరకు ప్రతిపాదిత 24 మీటర్ల రోడ్డును 60 మీటర్ల విస్తరణకు 132 ఆస్తుల సేకరణకు కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ అనుమతికి సిఫారసు చేస్తూ కమిటీ ఆమోదం.
- హెచ్-సిటీ కింద ఖాజాగూడ జంక్షన్ వద్ద మల్టీలెవల్ ఫ్లైఓవర్ నిర్మాణానికి సవరించిన జంక్షన్ ఇంప్రూవ్‌మెంట్ ప్రణాళిక మేరకు 10 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.
- రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్‌లో భాగంగా రోడ్ నం.82 నుంచి ఫిల్మ్ నగర్ మీదుగా ఏబీఎన్ రోడ్డు వరకు 24 మీటర్ల రోడ్డు వెడల్పునకు 13 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.
- గాజుల రామారం హనుమాన్ దేవాలయం కైసర్ నగర్ నుంచి మిథిలా నగర్ జీహెచ్ఎంసీ పరిధి వరకు 30 మీటర్ల రోడ్డు వెడల్పునకు 40 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం
- హెచ్-సిటీ కింద ఐఐఐటీ జంక్షన్ వద్ద ప్రతిపాదిత మల్టీలెవల్ ఫ్లైఓవర్ నిర్మాణానికి రీవైజ్డ్ జంక్షన్ ఇంప్రూవ్ మెంట్ ప్లాన్ కోసం 65 మీటర్లు, 36 మీటర్ల రోడ్డు అభివృద్ధి 21 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.
- రంగేలి కిడికి ఎక్స్ రోడ్ నుంచి ఇమ్మా-ఈ-ఖాసీం అలావా వరకు ప్రతిపాదిత 12 మీటర్ల రోడ్డు అభివృద్ధికిగానూ 76 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం తెలిపింది.
- గోపన్‌పల్లి అపర్ణ హిల్స్ నుంచి వట్టినాగుల పల్లి విలేజ్ రోడ్ వరకు ప్రతిపాదిత 30 మీటర్ల రోడ్డు అభివృద్ధికి 4 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.
- మిధాని బస్టాప్ నుంచి మాజిద్ ఈ గులాం హౌస్ వరకు 12 మీటర్ల రోడ్డు అభివృద్ధిలో భాగంగా 38 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం తెలిపారు.

స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ ఇలంబర్తి తదితరులు

టేబుల్ ఐటమ్స్

- జూబ్లీహిల్స్‌లోని బంజారా భవన్ నుంచి బంజారా చెరువు వరకు వరద నీటి కాలువ కమిషనర్‌ను ఆదేశించారు. క్రీడా ప్రాంగణాలపై సంబంధిత అధికారులు పూర్తి పర్యవేక్షణ చేసి జీహెచ్ఎంసీకి ఆదాయం సమకూరేలా చర్యలు చేపట్టాలని కోరారు. అత్యధికంగా ఆదాయం వస్తున్న క్రీడా ప్రాంగణాలపై దృష్టి సారించాలని మేయర్ తెలిపారు. జీహెచ్ఎంసీ అభివృద్ధికి ఈ సంవత్సర కాలంలో రూ. 700 కోట్లు విడుదల చేసినందుకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

జోన్‌కు రూ. 25 కోట్లు కేటాయిస్తా - కమిషనర్ ఇలంబర్తి

అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయంతో ప్రజల కోసం పని చేయాలని కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. సభ్యులందరితో కలిసి పనిచేయడం తనకు ఒక మంచి అనుభవమని పేర్కొన్నారు. నగర అభివృద్ధిలో భాగంగా రోడ్ల విస్తరణ, జ